ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 78 | బుధవారం 19-03-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## నేడు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి విక్రమార్క

**అంతకు ముందే కేబినెట్‌లో చర్చించి ఆమోదం**



**హైదరాబాద్,మార్చి18:** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను బుధవారం శాసనసభలో ప్రవేశపెట్టనుంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో బుధవారం ఉదయం 11.14 గంటలకు ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్‌ను ముందుగా కేబినేట్ ఆమోదించాల్సి ఉంటుంది. దీంతో ఉదయం 9.30 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కానుంది. అసెంబ్లీ కమిటీ హాలులో మంత్రివర్గ సమావేశమై బడ్జెట్‌కు ఆమోదం తెలుపనుంది. అనంతరం బడ్జెట్ కాపీలతో భట్టి విక్రమార్క అసెంబ్లీకి చేరుకోనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది రెండో బడ్జెట్ కావడం విశేషం. బడ్జెట్‌లో ఎలాంటి నిర్ణయాలు ఉండబోతున్నాయని రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో ఏ పథకానికి ఏ మేరకు కేటాయింపులు ఇవ్వబోతున్నదనేది ఆసక్తిగా మారింది.

## సునీత విజయాల పట్ల భారత్ గర్విస్తోంది

**నీవు క్షేమంగా తిరిగి రావాలని కోరుకుంటున్నాం**

**భారత్‌లో పర్యటించాలని ఆకాంక్షిస్తున్నాం**

**సునీతా విలియమ్స్‌కు మోడీ లేఖ**



**న్యూఢిల్లీ,మార్చి18**
భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ కొన్ని నెలల ఎదురుచూపుల తర్వాత పుడమికి తిరిగి వస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందించారు. మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం అని సునీతకు లేఖ రాశారు. ఆమె సురక్షితంగా భూమిపైకి తిరిగిరావాలని, ఆరోగ్యంగా ఉండాలని మోదీ ఆకాంక్షించారు. సునీత సాధించిన విజయాల పట్ల 140 కోట్లమంది భారతీయులు గర్వంగా ఉన్నారని పేర్కొన్నారు. యూఎస్ పర్యటనకు వెళ్లినప్పుడు.. మీ గురించి అడిగి తెలుసుకున్నాను. మీరు వేలాది కి.మీ.దూరంలో ఉన్నప్పటికీ.. మా హృదయాలకు దగ్గరగా ఉన్నారు. మీ అంతరిక్షయాత్ర విజయం సాధించాలని మేమంతా కోరుకుంటున్నాం. మీరు తిరిగి వచ్చిన తర్వాత మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం. తన కుమార్తె లకు ఆతిథ్యం ఇవ్వడం పట్ల భారత్ సంతోషంగా ఉంటుందని మోదీ తన లేఖలో పేర్కొన్నారు. మార్చి ఒకటిన రాసిన లేఖను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఈ లేఖ పట్ల సునీత సంతోషం వ్యక్తంచేశారు. దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సునీతా విలియమ్స్, వ్యోమగామి బుచ్ విల్మోర్, మరో ఇద్దరు ఆస్ట్రోనాట్‌లతో కలిసి వారు భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు పుడమికి చేరుకుంటారని అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ప్రకటించిన విషయం తెలిసిందే.

## ఛావా సినిమాతో ప్రజల్లో ఆగ్రహావేశాలు

**చరిత్ర తెలుసుకోవడంతో ఔరంగజేబుపై ఆక్రోశం**

**మహారాష్ట్ర అల్లర్లపై సిఎం దేవేంద్ర ఫడ్నవీస్**

**ముంబై,మార్చి18:** నాగ్‌పూర్ అల్లర్ల, హింస నేపథ్యంలో మహారాష్ట్ర అసెంబ్లీలో 'ఛావా' సినిమాపై సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరాఠా ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్ర తెరపైకి వచ్చిందని, ఇది మొఘల్ పాలకుడు ఔరంగజేబుపై ఆగ్రహాన్ని రేకెత్తించిందని ఆయన అన్నారు. సోమవారం రాత్రి నాగ్‌పూర్‌లో జరిగిన అల్లర్ల నేపథ్యంలో అసెంబ్లీలో మాట్లాడుతూ, ఫడ్నవీస్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఛావా సినిమాను తాను నిందించాలని అనుకోవడం లేదని, ఛావా ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్రను ప్రజల ముందుకు తీసుకువచ్చిందని, దీంతో ప్రజల మనోభావాలు రగిలిపోయాయని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఔరంగజేబుపై ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, శాంతిభద్రతలను కాపాడుకోవాలని, ప్రతీ ఒక్కరూ ఓపికతో ఉండాలని, ఎవరైనా అల్లర్లు చేస్తే కులం, మతం అనే తేడా లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

- ఆదినుంచి దళితులకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ
- దళితులను ముందువరసలో నిలిపింది కాంగ్రెస్ పార్టీయే
- ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి





**తొలి సమయం, హైదరాబాద్,మార్చి18:**
ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బాబూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలు అప్పగించి గౌరవించింది. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను సీఎంగా చేసింది కాంగ్రెస్ పార్టీ. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగింది. దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. 2004లో ఉషా మెహ్రా కమిటీ- వేసి సమస్య పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రయత్నించింది. ఇన్నాళ్లకు నేను సీఎంగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషకరం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించాం. వెంటనే ఉత్తమ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించాం. మంత్రివర్గ ఉపసంఘం సూచన మేరకు షమీమ్ అక్తర్ కమిషన్ నియమించాం. కమిషన్.. ప్రజల నుంచి 8,681 ప్రతిపాదనలు స్వీకరించింది. కమిషన్ నివేదికను ఏ మాత్రం మార్చకుండా ఆమోదించాం. 59 ఎస్సీ ఉప కులాలను 3 గ్రూపులుగా కమిషన్ విభజించింది. 59 కులాలు ఇప్పటివరకు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసిందని సీఎం వివరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది. ఇక, ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది. దశాబ్ధాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతోంది. ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. బిల్లును ఎకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు నా కృతజ్ఞతలు. నేను ముఖ్యమంత్రిగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషం' అని అన్నారు. బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఎస్సీ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ షమీమ్ అక్తర్ ఏక సభ్య కమిషన్ సిఫార్సు చేసిన ప్రకారమే 3 గ్రూపులతో ఎస్సీ వర్గీకరణ బిల్లును రూపొందించింది. ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన 15 కులాలను గ్రూప్ 1లో చేర్చారు. మొత్తం జనాభాలో వీరి జనాభా 3.288గా ఉంది. వీరికి 1 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. మధ్యస్థంగా లబ్ధిపొందిన 18 కులాలను గ్రూప్ 2లో చేర్చారు. వీరి జనాభా 62.748గా ఉంది. వీరికి 9శాతం రిజర్వేషన్ కల్పించారు. కాస్త మెరుగైన ప్రయోజనాలు పొందిన 26 కులాలను గ్రూప్ 3లో వేశారు. వీరి జనాభా 33.963గా ఉంది. వీరికి 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఏ,బీ,సీ,డీ, కేటగిరీలుగా ఎస్సీ వర్గీకరణను చేసే అవకాశం లేదని కమిషన్ స్పష్టం చేసింది. ప్రభుత్వం.. కమిషన్ సిపార్సుతో పాటు- ఎపిరికల్ డేటాను దృష్టిలో పెట్టు-కుని న్యాయపర చిక్కులు రాకుండా ఉండేలా బిల్లును సిద్ధం చేసింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ జనాభా 1,38,78,078. వీరిలో మాదిగలు 67,02,609 ఉండగా.. మాలలు 55,70,244 మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం మాలల జనాభా కంటే మాదిగల జనాభా 11.3 లక్షలు ఎక్కువ. ఎస్సీల్లో కేవలం ఈ రెండు కులాల జనాభానే 80 శాతం వరకు ఉంటు-ందని ఓ అంచనా. అందరికీ కలిపి 15 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. ఈ మొత్తం కోటాలో మాలలే ఎక్కువ లాభం పొందుతున్నారనే గొడవ దశాబ్దాల క్రితమే మొదలైంది. 1972 నుంచి మాదిగ వర్గానికి చెందిన నేతలు ముఖ్యమంత్రుల్ని కలుస్తూ వినతి పత్రాలు ఇస్తూ వచ్చారు. మంద క్రిష్ణ మాదిగ కూడా దీనిపై ఎప్పటినుంచో మాట్లాడుతున్నారు..' 1996 నాటికి మాదిగలు 18 వేల ఉద్యోగాల్లో ఉండగా, వాటిలో 80-90 శాతం నాల్గో తరగతి ఉద్యోగాలే. మరోవైపు, మాలలు అన్ని రకాలవీ కలిపి 72 వేల ఉద్యోగాల్లో ఉన్నారని అన్నారు.

## ఓటరు కార్డుతో ఆధార్ అనుసంధానం

**న్యూఢిల్లీ,మార్చి18:**
ఓటరు జాబితాల తయారీలో అక్రమాలు జరిగాయంటూ విపక్షాలు తీవ్రస్థాయితో విమర్శిస్తున్న వేళ కేంద్ర ఎన్నికల సంఘం కీలక సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆధార్‌తో ఓటరు కార్డు అనుసం ధానంపై కీలక ప్రకటన చేసింది. ఆర్టికల్ 326, ప్రజాప్రాతినిధ్య చట్టం-1950, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే ఈ అనుసంధాన ప్రక్రియ చేపట్టనున్నట్లు- తెలిపింది. ఇందుకోసం యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ- ఆఫ్ ఇండియా, ఈసీ సాంకేతిక నిపుణుల మధ్య త్వరలోనే చర్చలు ప్రారంభం అవుతాయని ఓ ప్రకటనలో పేర్కొంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సందు, వివేక్ జోషీలు మంగళవారం కేంద్ర హోంశాఖ కార్యదర్శి, లెజిస్లేచర్ కార్యదర్శి, ఎలక్ట్రానిక్స్, ఐటీ- శాఖ కార్యదర్శి, యూఐడీఏఐ సీఈవోతో పాటు- ఈసీ సాంకేతిక నిపుణులతో సమావేశమై చర్చించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ప్రకారం.. భారతీయ పౌరులకు మాత్రమే ఓటు- హక్కు ఉంటు-ంది. అయితే, ఆధార్ కేవలం వ్యక్తి గుర్తింపును మాత్రమే నిర్ధారించగలిగే పత్రం. అందువల్ల ఓటర్ల గుర్తింపు కార్డు (ఈఒఈ)ని ఆధార్‌తో అనుసంధానించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 326, ప్రజాప్రాతినిధ్య చట్టం-1950లోని సెక్షన్లు 23(4), 23(5), 23(6) నిబంధనలు, 2023లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా చేయాలని ఈ భేటీ-లో నిర్ణయించారు.

## 44 ఏళ్ల క్రితం దళితుల ఊచకోతలో కీలక తీర్పు

**ముగ్గురికి మరణశిక్ష విధించిన జిల్లా కోర్టు**

**లక్నో,మార్చి18:** దాదాపు 44 ఏళ్ల క్రితం జరిగిన 24 మంది దళితుల ఊచకోత కేసులో కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ క్రమంలో ముగ్గురికి మరణశిక్ష పడింది. ఈ కేసులో ముగ్గురు నిందితులకు జిల్లా కోర్టు మరణశిక్ష విధించింది. 1981 నవంబర్ 18న దేహులిలో జరిగిన ఈ ఘోర ఘటనలో మొత్తం 24 మంది దళితులు హత్యకు గురయ్యారు. మరణించిన వారిలో ఆరు నెలల, రెండు సంవత్సరాల వయస్సున్న పిల్లలు కూడా ఉన్నారు.

ఈ హత్య కేసులో 17 మంది నిందితులుగా ఉన్నారు. అయితే వీరిలో 14 మంది మరణించారు. తాజాగా ఈ కేసు విచారణ జరిపిన కోర్టు రామ్‌సేవక్ (70), కప్తాన్ సింగ్ (60), రాంపాల్ (60) అనే ముగ్గురు నిందితులను దోషిగా తేల్చి, వారికి మరణశిక్షను విధించింది. ఈ శిక్ష మాత్రమే కాదు, కోర్టు అదనంగా రూ.50,000 జరిమానా కూడా విధించింది. 1981 నవంబర్ 18న, ఉత్తరప్రదేశ్ దేహులి గ్రామంలో నిందితులు పోలీసు యూనిఫాంలో ఉండగా, దళితులను బందిపోట్లుగా మార్చి విచక్షణ రహితంగా కాల్పులు జరిపారు. వీరిలో 17 మంది పోలీసు యూనిఫాంలో ఉన్న వారే పాలుపంచుకున్నారు. దీనిపై న్యాయవాది రోహిత్ శుక్లా మాట్లాడుతూ, ఈ ఘటన ఒక చారిత్రక మరణహోమంలా ఉందని పేర్కొన్నారు. దేహులిలో దళితులు వ్యవసాయ పనులకు సంబంధించిన పనులు చేసుకునే వారు. వారి జీవనం సాదాసీదాగా సాగిపోతుండగా, ఈ ఘటన జరగడం నేరమైన చర్యగా పేర్కొన్నారు. ఈ ఘటన కేవలం హత్యగా కాకుండా, ఒక సామాజిక హింసగా కూడా నిలిచిందన్నారు న్యాయవాది. నిందితుల మొత్తం 17 మందిలో, 14 మంది ఇప్పటికే మరణించినట్లు- తెలిపిన కోర్టు, మిగిలిన ముగ్గురికి మాత్రం మరణశిక్ష విధించారు. ఈ దళిత హత్యా కేసులో ప్రతి ఒక్కరి పాత్ర కూడా వివిధ కోణాలలో చర్చకు వస్తోంది. దేహులిలో జరిగిన ఈ ఘోర ఘటన తీర్పు ఆలస్యంగా వచ్చినా కూడా చివరకు న్యాయం జరిగిందని పలువురు అంటు-న్నారు. ఈ కేసులో 1981నాటి హత్యలపై 302 (హ), 307 (హత్యాయత్నం), 396 (దోపిడీతో హ) సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి.

## తెలంగాణ రైల్వేల అభివృద్ధికి కేంద్రం చేయూత

**రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.5,337 కోట్లు**

**బిజెపి ఎంపి లక్ష్మణ్ వెల్లడి**

**న్యూఢిల్లీ,మార్చి18:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి, తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు-చేస్తామని ఆ పార్టీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వివక్ష చూపడం లేదన్నారు. దేశంలో రైల్వే పనితీరుపై రాజ్యసభలో జరిగిన చర్చలో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ పాల్గొని, మాట్లాడారు. తాజాగా కేంద్రం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.5,337 కోట్లు కేటాయించిందని వెల్లడించారు. 2009 నుంచి 2014 వరకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఏపీకి కేవలం రూ.886 కోట్లు- కేటాయించిందని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో రూ.40 వేల కోట్ల పనులు ఆన్ గోయింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 2014 నుంచి తెలంగాణలో 753 కిలోమీటర్ల కొత్త రైల్వే ట్రాక్‌ల నిర్మాణం పూర్తి చేశామని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఏడాదికి 17 కిలోమీటర్ల రైల్వే ట్రాక్ నిర్మాణం జరిగితే, ప్రస్తుతం 68 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతున్నదని వెల్లడించారు. అన్ని రైల్వే లైన్లలో 100 శాతం విద్యుద్దీకరణ పూర్తి చేశామని చెప్పారు. అమృత్ స్టేషన్స్ స్కీం కింద రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునీకరించామని తెలిపారు. బ్రిటీ-ష్ కాలంలో నిర్మించిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు రూ.715 కోట్లు-, హైదరాబాద్ స్టేషన్‌కు రూ.327 కోట్లు- కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు.

# పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో అత్యంత కీలకం

**కొత్తగూడ మండల ఎస్సై కుశ కుమార్**

**పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి మెటీరియల్, ఫ్యాడ్ల పంపిణి**



**తొలిసమయం కొత్తగూడ మార్చి 18**
పదవ తగతి అనేది విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమని, ఈ సమయంలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ప్రధానంగా సమయం పాటించాల్సిన అవసరం ఉందని ఎస్సై కుశ కుమార్ అన్నారు.మంగళవారం కొత్తగూడ మండలంలోని ఓటాయి, పోగులపల్లి, ఎదులపల్లి, బత్తులపల్లి, గాంధీనగర్, పోలారం గ్రామాలల్లో ఉన్నటువంటి పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి మెటీరియల్, ఫ్యాడ్లను ఎస్సై కుశకుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై కుశ కుమార్ మాట్లాడుతూ పరీక్షలు అంటే విద్యార్థులు భయంతో ఉండకూడదు.. ఎంతో విశ్వాసంతో చదివి అందులో సక్సెస్? కావాలని సూచించారు. మంచి భవిష్యత్తు, విజ్ఞానం ఇవ్వడానికి మంచి ఉపాధ్యాయులు ఉన్నారని పరీక్షల సమయంలో విద్యార్థులు మరింత విశ్వసంతో చదవాలని పదవ తరగతి అనేది జీవితంలో ఒక మొదటి మెట్టుగా భావించి చదువు చెప్పిన గురువులకు కన్న తల్లిదండ్రులకు మనం పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అంటూ విద్యార్థులకు అల్ ది బెస్ట్ చెప్పి పరీక్షలు బాగా రాయాలని మనో ధైర్యాన్నిచ్చారు. ఈ కార్యక్రమం లో మండల విద్య శాఖ అధికారులు, గుమ్మడి లక్ష్మినారాయణ, రమాదేవి, ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, సారయ్య, విష్ణు వర్ధన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీంలలకు ఇఫ్తార్ విందు

**తొలి సమయం వరంగల్ మార్చ్ 18**
అందులో భాగంగా ఎం ఏ నయీమ్ మాట్లాడుతూ ఇండియా ఒక్క సెక్యులరిజంను కాపాడడానికి ఈ ఫోరం నిమిత్తమైంది అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ప్రతి ఒక్కరికి తమ హక్కు సద్వినియోగం చేసుకోవాలని ఈ ఫోరం ఏర్పాటు చేయడం జరిగింది అని ఎం ఏ నయీం తెలిపారు, పేద కుటుంబాలకు ఈ ఫోరం వల్ల కరోనా వంటీ కష్టకాలంలో కూడా అందరికీ సహాయం చేయడం జరిగింది మరియు అన్ని మతాలు కులాలు కలిసికట్టుగా పని చేయడానికి ఈ ఫోరం ఒక్క ప్రధాన లక్ష్యం భారతదేశంలో గంగాజమున నదులు కలిసికట్టుగా ఎలా ప్రవహిస్తాయో అదేవిధంగా భార్యదులందరూ కలిసికట్టుగా నివసిస్తున్న మన భారతదేశం లో ఎన్నికల విషయంలో కానీ మరియు ప్రజల పక్షంలో గాని అన్ని విధాలుగా ఈ ఫోరం పని చేస్తుందని చెప్పడం జరిగింది, కులాలు మతాలుగా చిచ్చు పెడుతున్న మతపరమైన వారిని ఈ ఫోరం తగిన బుద్ధి చెప్తుందని తెలియజేయడం జరిగింది, అందరికీ అనుకూలంగా నడవడానికి ఈ యొక్క ఫోరం ప్రాధాన్య ఉద్దేశం అని చెప్పడం జరిగింది, పవిత్ర దినమైన రంజాన్



మాసంలో ఈ ఫోరం తరపున అందరికీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది అందులో పాల్గొన్న వారి అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు అందులో భాగంగా సయ్యద్ మసూద్, మహమ్మద్ సందాని, డి రామ్మూర్తి, కాకర్ల ప్రభాకర్, హఫీస్ కరీం, ఖాజా అజీముద్దీన్,హాసన్ షరీఫ్, ఎం ఎ నయీమ్, ఎం ఏ ఖలీల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడమే ఎన్సీసీ లక్ష్యం

**టీజీ బెటాలియన్ కమాండెంట్ కల్నల్ రామదురై**



**తొలిసమయం నర్సంపేట మార్చి 18**
విద్యార్థులను బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడమే ఎన్సీసీ లక్ష్యం అని ఎన్.సి.సి 10వ బెటాలియన్ కమాండెంట్ కల్నల్ రామదురై అన్నారు. మంగళవారం నర్సంపేట పట్టణంలో డఫోడిల్స్ (సి.బి.ఎస్. ఈ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎన్ సి సి ఎంపిక కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా బెటాలియన్ కమాండెంట్ అధికారి కల్నల్ రామదురై ను పుష్ప గుచ్ఛంలతో ఘనంగా స్వాగతం పలికి విద్యార్థుల నియామక దేహ దారుఢ్య పరీక్షలు పరిశీలించి ఈ పరీక్షలో 17 బాలురు,8బాలికలు మొత్తం 25 మంది విద్యార్థులను ఎంపిక చేశారు ఈ సందర్భంగా కమాండెంట్ కల్నల్ రామదురై మాట్లాడుతూ.. ఎన్ సి సి విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని క్రమశిక్షణ, జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించి ఉత్తమ లక్షణాలు గలయువతను తయారు చేసేందుకు ఎన్ సి సి లో ఉపయోగపడుతుందని అన్నారు. ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగ పరచుకుంటే విద్యార్థుల భావి జీవితం బంగారు బాటఅవుతుందని అన్నారు. ఎన్ సి సి క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఇంకా ఎన్నో విషయాలు అలవాడుతాయని అన్నారు. దీని ద్వారా భవిష్యత్తులో ఏదైనా సాధిస్తాననే నమ్మకం పెరుగుతుందని అన్నారు. దేశం కోసం పని చేయాలన్న ఆలోచన కలుగుతుందని ఈ సర్టిఫికెట్తో భవిష్యత్లో ఉన్నత చదువులకోసం కాలేజీలో ప్రవేశాలకు తగు రిజర్వేషన్ ఉంటుందని,ఎన్ సి సి గూర్చి విధి విధానాలు గురించి సలహాలు సూచనలు చేస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు.విద్యార్థులకు విద్యతో పాటు, క్రమశిక్షణ,ఎన్ సి సి లాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అంటూ పాఠశాల కరస్పాం డెంట్ చింతల నరేందర్ ను,ఎన్సీసీ క్యాడెట్లగా ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బి హెచ్ ఎం సందీప్ బెటగిర్కర్,హవెల్దార్ మాక్బుల్ బాషా,ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం,పాఠశాల ప్రధానోపాద్యా యులు అజిముద్దీన్, ఉప ప్రధానోపాద్యాయులు రీటా, హెచ్. ఆర్. డి విజయ లక్ష్మి,శశికల, ఉపాద్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్థులందరూ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

**జిల్లా అదనపు (స్థానిక సంస్థలు)కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**



**తొలిసమయం మహబూబాబాద్ మార్చి 18**
తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ, అలింకో వారి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడినది.సామాజిక న్యాయం %ฉ% సాధికారత మంత్రిత్వ శాఖ, దివ్యాంగుల సాధికారత విభాగం యొక్క పరిపాలనా నియంత్రణలో పనిచేస్తుంది. అలిటంకో కంపెనీ దివ్యాంగుల కోసం పునరావాస సహాయాలను తయారు చేయడం ద్వార దేశంలోని దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు మరియు ఇతర పునరావాస సహాయాల లభ్యత, ఉపయోగం, సరఫరా మరియు పంపిణీని ప్రోత్సహించడం, ప్రోత్సహించడం మరియు అభివృద్ధి చేయడం ద్వారా దివ్యాంగులకు సాధ్యమైనంతవరకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో పనిచేయడం జరుగుతుంది.మహబూబాబాద్ జిల్లాలో, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు సహాయక పరికరాల కోసం అలింకో స్క్రీనింగ్ క్యాంపు ను 24 రోజున నిర్వహించడం జరిగింది. మొత్తం 115 సి డబ్ల్యూ ఎస్ ఎన్ పిల్లలు హాజరు కాగా అందులో 94 సి డబ్ల్యూ ఎస్ ఎన్ విద్యార్థులు వివిధ రకాల ఉచిత ఉపకరణాలకు ఎంపిక కావటం జరిగింది. ఈ యొక్క ఎంపికైన వివిధ మండలాలకు చెందిన 94 సి డబ్ల్యూ ఎస్ ఎన్ పిల్లలకు మొత్తం 202 పరికరాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే అన్ని సదుపాయాలను దివ్యాంగులు పూర్తిస్థాయిలో వినియోగించుకోనేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. దివ్యాంగ విద్యార్థులకు పంపిణీ చేసే ఉపకారణాలను పరిశీలిస్తూ దివ్యాంగ పిల్లలతో మరీ తల్లిదండ్రులతో మాట్లాడుతూ వారిలో ఆత్మస్థైర్యం నింపారు. దివ్యాంగ విద్యార్థుల పట్ల సేవా దృక్పథంతో %ฉ% అంకితభావంతో పనిచేయాలని ఐఇఆర్పిలను, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులను కోరారు. దివ్యాంగులకు విద్యా సేవలందిస్తున్న ఐఆర్పిలను,స్పెషల్ ఎడ్యుకేటర్లను అభినందించారు.జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ యొక్క ఉచిత ఉపకరణాలను సరైన రీతిలో ఉపయోగిస్తూ విద్యార్థుల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. దివ్యాంగ విద్యార్థులందరూ ప్రత్యేక విద్యా సేవలను ఉపయోగించుకుంటూ వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. ఐఆర్పిల ద్వారా అందించే హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ మరియు ఫిజియోథెరపి క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని తల్లితండ్రులను కోరారు.జిల్లా సహితవిద్య కోఆర్డినేటర్ ఆజాద్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఈరోజు పంపిణీ చేసే ఉపకరణాలు విలువైనవని, ఉపకరణాలను ఎలా వాడుకోవాలో తల్లిదండ్రులకు వివరించి బాధ్యత ఐఆర్పిలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వ పాఠశాలకు దివ్యాంగ విద్యార్థిను పంపించడం ద్వారా ఎస్కార్ట్ అలవెన్స్, ట్రాన్స్పోర్ట్ అలవెన్స్, గర్ల్స్ స్టయిఫండ్, రీడర్ అలవెన్సులు కూడా అందించబడతాయని తెలియజేశారు. దివ్యాంగ విద్యార్థులు భవిత కేంద్రాల ద్వారా వారి యొక్క విద్యా సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎడి రాజేశ్వరరావు, డీఎస్ఓ అప్పారావు, అలింకో ఇన్చార్జి సురుష, మోహిత్, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు, ఐఈ ఆర్ పి లు, దివ్యాంగ విద్యార్థుల తల్లితండ్రులు, పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన పెద్దవంగర తహసిల్దారు

**తొలి సమయం పెద్ద వంగర మార్చి 18**



పెద్ద వంగర మండలంలోని పలు గ్రామాలు తహసిల్దార్ పెద్దంగర మరియు వ్యవసాయ అధికారి పెద్దవంగర ఏఈ ఇరిగేషన్ పెద్ద వంగర లు కలిసి వివిధ గ్రామాలలో పంటల పరిస్థితులను ఈరోజు సందర్శించినారు పంటలు ఏ విధంగా ఉన్నాయో పరిశీలించి ఎస్సారెస్పీ ద్వారా వచ్చే నీళ్లను త్వరితగతిన విడుదల చేయాలని రైతులకు కోరారు ఇటి కార్యక్రమంలో తాసిల్దారు అగ్రికల్చర్ ఆఫీసర్ ఎస్సారెస్పీ కాలువను నీటిని త్వరితగతిన వచ్చేలా చూస్తామని తెలియజేశారు.

## పెద్దవంగర మండలంలో బాధిత కుటుంబాలను పరామర్శించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**తొలి సమయం పెద్ద వంగర మార్చి 18**
పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పెద్దవంగర మండలంలో పలు గ్రామాలను సందర్శించి, ఇటీవల మృతి చెందినవారి కుటుంబాలను, బాధిత కుటుంబాలను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేసి, బాధిత కుటుంబాలకు మద్దతునిచ్చారు. చిన్న వంగర గ్రామం, పోచారం గ్రామం, పెద్దవంగర మండల కేంద్రంలో బాధిత కుటుంబాలను ప్రత్యేకంగా పరామర్శించారు. వారి పరిస్థితిని దగ్గరగా తెలుసుకొని, కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుల కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ,"ఒక కుటుంబ సభ్యుడు మరణించడం వల్ల ఆ కుటుంబం ఎలాంటి కష్టాల్లో పడుతుందో మనకు తెలుసు. ఇలాంటి క్లిష్ట సమయంలో మనం వారికి అండగా నిలవాలి. బాధిత కుటుంబాలకు తగినంత సహాయం అందించేందుకు కృషి చేస్తాను. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ మరియు మండల అధ్యక్షులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామస్థులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి భరోసాతో కొంత ఊరట పొందారు. గ్రామాలలో మౌలిక వసతుల సమస్యలపైనా వారు ఎమ్మెల్యే గారు చర్చించి, పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

## ముగిసిన వెలికట్ట ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

**తొలి సమయం తొర్రూరు మార్చి 18**



వెలికట్ట గ్రామంలో ఈ రోజు క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ లో చిట్యాల టీం వెలికట్ట టీంలు హోరా హోరీగా తలపడగా, చిట్యాల టీం విజేతగా నిలిచింది, వారికి రూ.30, 016 మరియు కప్పు తీసుకోవడం జరిగింది. రన్నరప్ వెలికట్ట టీం రూ.20,016 మరియు కప్ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాతలు అల్లంనేని అనిల్ రావు , తొర్రూరు మాజీ కౌన్సిలర్ 14వ వార్డు ఎన్నమనేని శ్రీనివాసరావు ,తూనం శ్రావణ్ చకిలేల మనిరాజు వెలికట్టే టీమ్ కి టీషర్ట్స్ ధాథా శ్రీనివాస్ జాటోతు సాయికృష్ణ బొచ్చు మురళి కొమ్ము కరుణాకర్ దీకొండ మహేష్ ,వెలికట్ట మేనేజ్మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయండి : చీకటి కార్తీక్

**ఆర్టీఏ కమిటీ సభ్యులు బాదర్ల జోషి తో కలిసి పరీక్షా కిట్ల పంపిణి**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం మార్చి 18**
కొత్తగూడెం 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా రాయాలని యూత్ కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ సూచించారు. పాల్వంచ మండలం కెపి జగన్నాథపురం లోని ప్రభుత్వ జెడ్పి హైస్కూల్ లో రీజనల్ ట్రాన్స్పోర్ట్ ఆథారిటీ కమిటీ సభ్యులు జోషి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్, పెన్సిల్, స్కెల్ తో కూడిన పరీక్ష కిట్స్ లను చీకటి కార్తీక్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒత్తిడిని జయించి సమర్థవంతంగా పరీక్షలు రాసేలా ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. పరీక్షల సమయం దగ్గర పడుతుందని ఆందోళన చెందకుండా ఏకాగ్రతతో చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థులపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పరీక్షలు రాసి ఉత్తమమైన ఫలితాలను పొందాలన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరేలా విద్యార్థులకు పలు రకాల మార్గదర్శకం చేశారు. ఈ క్రమంలో గ్రామ పెద్దలు బానోత్ బాలాజీ నాయక్, ధర్మపురి ప్రసాద్, దంతూజు కామాచారి, తిప్పిరెడ్డి లచ్చిరెడ్డి, బానోత్ కుమార్, భూక్య ప్రసాద్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ నాగారం కాలనీ నల్లమోతు పవన్, వన్నాపురం నరేష్, మాలోత్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.



# సంబరాలు జరుపుకున్న మణుగూరు కాంగ్రెస్ శ్రేణులు



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / మణుగూరు మార్చి 18**
పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, అడవి అభివృద్ధి చైర్మన్ పోదెం వీరయ్య వారి ఆదేశాలమేరకు మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ అధ్యక్షతన ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో సంబరాలు జరుపుకోవడం జరిగింది అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ నిన్న సోమవారం అసెంబ్లీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా బీసీ కులఘనన బిల్లును ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జొడో యాత్ర లో ఇచ్చిన మాట ప్రకారం దేశంలోనే మొదటిసారిగా కుల ఘనన నిర్వహించి అసెంబ్లీ లో 42 శాతానికి పెంచుతూ బిసి రిజర్వేషన్లు అమలు చేసేందుకు బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో పెద్ద ఎత్తున సంబరాలు సి ఏం రేవంతరెడ్డి చిత్రపటానికి బి సి నాయకుల తో కలిసి పాలాభిషేకం నిర్వహించి, బాణాసంచా కాల్చి, స్వీట్స్ తినిపించుకొని సంబరాలు నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జొడో యాత్ర లో అలాగే రాహుల్ గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, బిసి సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ కి, ఉప సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి,ఆమోదం కు ఓటు వేసి సహకరించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు ప్రత్యేక ధన్యవాదములు అని తెలియజేసారు ఈకార్యక్రమంలోఈ కార్యక్రమంలో మణుగూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ సైదులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐతనబోయిన సతీష్, మండల మహిళ అధ్యక్షురాలు సౌజన్య,జిల్లా కార్యదర్శి కనకలక్ష్మి,మండల నాయకులు పాలమూరు రాజు,గాండ్ల సురేష్,టివి సుబ్బారెడ్డి,పాల్వంచ రాములు,గోరంట్ల కనకయ్య,వెంకట్రావు గౌడ్, బీసీ నాయకులు సోమేశ్వరరావు గౌడ్, గుండగని నాగేశ్వరరావు, సాదిని సీతయ్య, వి, మదడి రాజేష్ మహిళా నాయకురాలు శ్యామల,గౌతమీ, షబానా, పద్మ, రజిత, రవీందర్, రాంబాబు మండల నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జయ నర్సింగ్ కాలేజీ సీజ్

**మూడేళ్లుగా ఆస్తి పన్ను చెల్లించని యాజమాన్యం**

**44 లక్షల ఆస్తి పన్ను చెల్లించకుండా నిర్లక్ష్యం**

**సీజ్ చేసిన జీడబ్ల్యూఎంసీ అధికారులు**

**తొలిసమయం వరంగల్ మార్చి 18**
మూడేళ్ళగా మున్సిపల్ కార్పొరేషన్‌కు ఆస్తి పన్ను చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జయ నర్సింగ్ కాలేజీ యాజమాన్యంపై వరంగల్




మహానగర పాలక సంస్థల అధికారులు చర్యలకు ఉపక్రమించారు. కాలేజీని మంగళవారం సీజ్ చేశారు. మూడేళ్లుగా హన్మకొండలోని జయ నర్సింగ్ కాలేజీ కాలేజీ యాజమాన్యం రూ. 44 లక్షల ఆస్తి పన్ను చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని బల్దియా డిప్యూటీ కమిషనర్ రవీందర్ తెలిపారు. కోర్టులో కేసు కొనసాగుతుందని చెబుతూనే నర్సింగ్ కళాశాలను నడుపుతున్నారని గుర్తించిన బల్దియా పన్నుల అధికారులు బకాయి పన్నులు చెల్లించాలని రెడ్ నోటీస్ జారీ చేసినట్లు తెలిపారు. అయినా యాజమాన్యం స్పందించకపోవడంతో మంగళవారం ఉదయం కాలేజీ నుంచి విద్యార్థులను సిబ్బందిని బయటికి పంపించి సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. పన్ను చెల్లించిన సుమారు 356 ప్రాపర్టీలను గడిచిన వారం రోజుల్లో సీజ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఓ యూసుఫోద్దిన్, ఆర్ఐలు సురేష్, రజని, భరత్‌చంద్ర, శ్రీకాంత్, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

# ఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**- ఫుడ్ ఇన్స్పెక్టర్ రోహిత్ రెడ్డి**



**తొలిసమయం మహబూబాబాద్ మార్చి 18**
పట్టణ కేంద్రంలోని హోటల్స్,ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ జ్యూస్ పాయింట్స్ ను ఫుడ్ ఇన్స్పెక్టర్ రోహిత్ రెడ్డి తనిఖీ జరిపారు. అపరిశుభ్రత,నాణ్యత ప్రమాణాలు పాటించని హోటల్ యజమానులపై కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిమాన కట్టుకోవాలని ఆదేశించారు. జ్యూస్ పాయింట్లు నాణ్యత ప్రమాణాలు పాటించి కల్తీ లేని జ్యూస్ వినియోగదారులకు అందించాలని ఆదేశించారు. జ్యూస్ పాయింట్లపై నిరంతరం నిఘా ఉంటుందని తెలియజేశారు.

# పోడు వ్యవసాయానికి విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి

**విద్యార్థులకు పాఠశాల నుండే ప్రకృతి పట్ల అవగాహన కల్పించాలి**

**జిల్లా వ్యాప్తంగా అన్ని వ్యవసాయ భూముల్లో నీటి గుంతల త్రవ్వకాలు చేపట్టాలి..**

**ప్రజలకు ఉపయోగపడే మొక్కలనే నాటాలి**

**వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం మార్చి 18**
జిల్లావ్యాప్తంగా పోడు వ్యవసాయం చేసే రైతులకు నీటి సౌకర్యం కొరకు విద్యుత్తు లైన్ ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని పోడు వ్యవసాయంకు విద్యుదీకరణ, ఉపాధి హామీ పనుల పురోగతి, త్రాగునీటి సంరక్షణ చర్యలు, మొక్కల పెంపకం, ఇంకుడు గుంతలు త్రవ్వకాలు, మీసేవ దరఖాస్తులు, ధరణి మరియు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం కై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోడు పట్టాలు పొందిన రైతులు వ్యవసాయం చేయడానికి వీలుగా నీటి వసతి కల్పించుటకు గాను వ్యవసాయ భూములకు విద్యుదీకరణ కు అవసరమైన లైన్ల ఏర్పాటుకు అటవీశాఖ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు సమన్వయంతో తగిన ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ఎక్కడ అయితే విద్యుత్తు లైన్లు అవసరమో పంచాయతీ సెక్రటరీ గుర్తించి, విద్యుత్ లైన్ల మంజూరుకు అవసరమైన పత్రాలు మరియు గ్రామసభ ఆమోదంతో అటవీశాఖ అధికారులకు తెలపడం ద్వారా విద్యుత్ లైన్లు ఏర్పాటు చెయ్యాలని కలెక్టర్ తెలిపారు. విద్యుత్ లైన్ల ఏర్పాటు సాధ్యం కానీ ప్రదేశాలలో అటవీ శాఖ అధికారుల ఆమోదంతో బావులు త్రవ్వి సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు ద్వారా పోడు సాగుకు నీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. పోడు భూములలో ఆయిల్ ఫామ్ సాగు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గిరిజన రైతులకు నీటి సౌకర్యం కల్పించేందుకు గాను విద్యుత్ లైన్ లో ఏర్పాటు సహకరించాలని అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ ను కలెక్టర్ కోరారు. జిల్లాలోని అన్ని మండల అటవీ శాఖ రేంజర్లు అటవీ శాఖ పరిధిలో ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టవలసిన పనులను గుర్తించి నివేదికలు అందించటం ద్వారా త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఉపాధి హామీ పథకం లక్ష్యాలను పూర్తిచేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని వ్యవసాయ భూముల్లో ఫామ్ పౌండ్ ( నీటి గుంటలు) త్రవ్వకాల కోసం రైతులకు అవగాహన కల్పించడంలో వ్యవసాయ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ భూముల్లో బోర్ ద్వారా సాగు చేసే రైతులు వివరాలు రేపటిలోగా అందించాలని కలెక్టర్ ఆదేశించారు. బోర్ ద్వారా వ్యవసాయం చేసే ప్రతి రైతు వ్యవసాయ భూమిలో కచ్చితంగా నీటి గుంటల నిర్మాణం చేపట్టాల్సిందే అని కలెక్టర్ స్పష్టం చేశారు. జల శక్తి అభియాన్ లో భాగంగా పంచాయతీ పరిధిలోని ప్రతి కార్యాలయాల్లో, పాఠశాలల్లో, రోడ్డు ప్రక్కన ప్రాంతాలు గుర్తించి ఇంకుడు గుంతలు ఎన్ని నిర్మాణం చేపట్టవచ్చు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. పంచాయతీ పరిధిలో ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మాణం చేపట్టేలా పంచాయతీ సెక్రటరీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రాష్ట్రంలో ఘనంగా నిర్వహించేటువంటి బతుకమ్మ పండుగలో పూజకు ఉపయోగించే తంగేడు పువ్వు జిల్లాలో ఎక్కడా కనపడటం లేదని, ప్రజలకు ఉపయోగపడే మొక్కలను పెంచాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని నర్సరీలలో ఇప్ప, కరక్కాయ, చింత, విష ముష్టి, కుంకుడు, తంగేడు వంటి మొక్కలను పెంచాలని సూచించారు. మొక్కలు పెంచడానికి వీలుగా గింజల సేకరణ చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గింజల సేకరణలో అత్యధికంగా గ్రామస్థాయిలో 1000, మండల స్థాయిలో 5000 మరియు జిల్లాస్థాయిలో 50,000 బహుమతిగా ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు పాఠశాలల నుండి ప్రకృతి మరియు పర్యావరణం పట్ల అవగాహన కల్పించాలన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా మునగ సాగు, అజోల్ల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, చేపల పెంపకం మరియు వెదురు సాగుపై అవగాహన కల్పించాలని, క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు రైతులు తమకు ఈ పంటల గురించి ఎవరూ చెప్పలేదని, అవగాహన కల్పించలేదని దృష్టికి వచ్చిందని, వ్యవసాయ అధికారులు పద్ధతి మార్చుకొని క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని లేనియెడల కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా పెండింగ్ ఓటర్ మార్పులు, చేర్పులు మరియు నూతన ఓటర్ దరఖాస్తులు, మీసేవ కేంద్రాలలో వివిధ అవసరాల నిమిత్తం ప్రజలు చేసుకున్న దరఖాస్తులు, ఎల్ఆర్ఎస్ మరియు ధరణి పెండింగ్ దరఖాస్తులు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంవత్సరం కంటే ఎక్కువ కాలం ఉన్న పెండింగ్ ధరణి దరఖాస్తులను ఈ నెలాఖరులోగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రతి ఇంటికి త్రాగునీటి అందేలా త్రాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, అడిషనల్ డి ఆర్ డి ఓ రవి, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, ఎస్సీ సంక్షేమ అధికారి అనసూర్య, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, మిషన్ భగీరథ నలిని, మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికని కిడ్నాప్ చేసిన వ్యభిచార ముఠా అరెస్ట్

**నిందితుల నుండి 1.8 కేజీల గంజాయి, 4300 కండోమ్ పాకెట్స్, రూ. 75000 రూపాయలు స్వాధీనం..**

**వరంగల్ ఏసిపి నందిరామ్, మిల్స్ కాలనీ సిఐ వెంకట రత్నం, మిల్స్ కాలనీ ఎస్ఐ లు శ్రీకాంత్, సురేష్ లను పోలీస్ సిబ్బందిని అభినందించిన సీపీ**




**తొలిసమయం వరంగల్ మార్చి 18**
వరంగల్ నగరంలో సంచలనం సృష్టించినటువంటి మైనర్ బాలిక కిడ్నాప్ కేసును మిల్స్ కాలనీ పోలీసులు చేదించి మంగళవారం నిందితులను అరెస్టు చేశారు. ఈనెల 11న మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిదిలోని ఒక మైనర్ బాలిక మిస్సింగ్ అయ్యిందని, పిర్యాదు రాగా కేసు నమోదు చేసి విచారణ చేసి కిడ్నాప్ గురి కాబడిన మైనర్ బాలికని ములుగు క్లాస్ రోడ్డు వద్ద గుర్తించి తదుపరి బాలికని విచారించగా తనని కొంతమంది కిడ్నాప్ చేసి గంజాయి తాగించి, అత్యాచారం చేసినట్లుగా తెలిపిందన్నారు. ఇట్టి కేసుని ప్రత్యేక దృష్టిసారించిన వరంగల్ సిపి ఐపీఎస్ సన్ ప్రీత్ సింగ్, సెంట్రల్ జోన్ డీసీపీ ఆధ్వర్యంలో, వరంగల్ ఏసిపి పర్యవేక్షణలో మూడు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చేసి వారిని అదుపులోకి తీసుకొని విచారించారు. ఇట్టి కేసులో దామెర మండలం, ల్యాదేల్ల గ్రామానికి చెందిన ఓ మహిళ గా గుర్తించారు. ఆ మహిళ పడుపు వృతి చేస్తూ ఉండేదని, ఈ క్రమం లో ఆమెకి పరిచయం ఉన్న మైనర్ నిందితురాలు తల్లి తండ్రులు మరణించడంతో అట్టి మైనర్ నిందితురాలిని తన ఇంటిలోనే ఉంచుకునేది, ఈ క్రమంలో ఎవరైనా కొత్త అమ్మాయిలు లేదా చిన్న అమ్మాయిలు ఉన్నట్లయితే ఎక్కువ డబ్బులు కస్టమర్ దగ్గర నుండి వస్తాయని అట్టి మహిళా పథకం వేసి, ఇట్టి మైనర్ నిందుతురాలికి చెప్పి తన స్నేహితురాల్లు ఎవరైనా ఉంటె వారిని ట్రాప్ చేసి వ్యభిచారం చేయిస్తే ఎక్కువ డబ్బులు సంపదించవచ్చని, ఇద్దరు కలిసి నిర్ణయించుకొని, ఇట్టి మైనర్ నిందుతురాలుకి వరంగల్ నగరానికి చెందిన తన స్నేహితురాలుని (మైనర్) ట్రాప్ చేయడానికి ప్రయత్నిచగా కుదరలేదు, తరువాత ఆమె ద్వారా పరిచయం అయిన భాదిత మైనార్ బాలికని ట్రాప్ చేయొచ్చు అని పథకం వేసుకొని బాధిత బాలికని ఇన్స్టాగ్రం ద్వారా పరిచయం పెంచుకొని మాయమాటలు చెప్పి ఒకటికి, రెండు సార్లు స్కూల్ కి వెళ్ళే సమయంలో బాధిత బాలికను వారితో పాటు తీసుకెళ్ళి మైనర్ నిందుతురాలు లవర్ అయిన శంభునిపేట్ కి చెందిన అబ్దుల్ అఫ్నాన్ సహాయంతో మద్యం, గంజాయి త్రాగడం అలవాటు చేసి, వారి పైన పూర్తిగా నమ్మకం రావడానికి బాధిత బాలికకు షాపింగ్ చేపించి బట్టలు కొనివ్వడం లాంటివి చేసినరని, ఆ అమ్మాయి వారిని పూర్తిగా నమ్మిన తరువాత తేది: 11-03-2025 న సాయంత్రం బాధిత బాలికను ఇంటి నుండి బయటకు రప్పించి సదరు మైనర్ నిందుతురాలు, ఆమె లవర్ అబ్దుల్ అఫ్సాన్ , శంభునిపేట్ ప్రాంతానికి చెందిన వారి స్నిహితులు షేక్ శైలాని బాబా, మొహమ్మద్ అల్తాఫ్ ల సహాయంతో కారులో బాధిత బాలికను ఎక్కించుకుని వారికి తరుచు గంజాయి అమ్మ మీర్జా పైజ్ బేగ్ ( ఐదూద్ ) వద్ద గంజాయి కొని నర్సంపేట దగ్గరలోని ఎవరు నివాసం ఉండని పాడుబడిన షేక్ సైలాని బాబా వాళ్ళ పాత ఇంటికి తీసుకెళ్ళి బాధిత బాలికకి గంజాయి త్రాగించి ఆమె మత్తు లోకి వెళ్ళగానే సైలాని బాబా ఆమెపై అత్యాచారానికి పాల్పడినాడు. సదరు బాధిత బాలికని గంజాయి తాగుతుండగా, అత్యాచారం చేస్తుండగా వీడియో తియ్యకున్న తీసినాము అని బ్లాక్ మెయిల్ చేస్తూ, నువ్వు రేపటి నుండి మేము చెప్పినట్లు చేయాలి, ఈ విషయం ఎవరికైనా చెప్తే మొత్తం బయట పెడతాము అని బెదిరించి ఆమెని ములుగు రోడ్డు క్రాస్ వద్ద దించ్చారు. నిందితులు అప్పటి నుండి పరారీలో ఉన్నారు. విశ్వసనీయమైన సమాచారం మేరకు ఈరోజు ఉదయం నిందితులు అందరిని అరెస్ట్ చేయడం జరిగింది. విచారణలో వారు తమ నేరాన్ని అంగీకరించడం జరిగినది. అలాగే నిందితుడైన మీర్జా ఫైజ్ బేగ్ ( వదూద్ ) వద్ద నుండి 1.8 కేజీల గంజాయిని కూడా సీజ్ చేయడం జరిగింది అన్నారు. ప్రధాన నిందుతురాలు అయిన మహిళా ఇంటి వద్ద 4300 కండోమ్ పాకెట్స్ తో పాటు నగదు 75000 రూపాయలు స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. నేరస్తుల వద్ద నుండి బ్రీజా కార్, నాలుగు మొబైల్ ఫోన్ లు స్వాదీనం చేసుకున్నారు. నిందితులకి గతంలో కూడా నేరచరిత్ర ఉన్నట్టుగా విచారణలో వెల్లడైంది. నేరస్తులను పోక్సో ఆక్ట్, ఎన్ డీ పీ ఎస్ ఆక్ట్, ఇమ్మోరల్ ట్రాఫికింగ్ యాక్ట్ లో కోర్ట్ లో హాజరు పరచడం జరిగిందన్నారు. నేరాన్ని చేదించడం లో ప్రతిభ కనబరిచిన వరంగల్ ఏసిపి నందిరామ్, మిల్స్ కాలనీ సిఐ వెంకట రత్నం, మిల్స్ కాలనీ ఎస్ఐ లు శ్రీకాంత్, సురేష్ లను పోలీస్ సిబ్బందిని అభినందించిన సిపి.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101